# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**34 - విధవరాలి కానుక**

(THE WIDOW'S MITE)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**



34 - విధవరాలి కానుక

(THE WIDOW'S MITE)

## *34 - విధవరాలి కానుక* (THE WIDOW'S MITE)

*మార్కు 12:41-44*

ఒక దినము యేసు దేవాలయములో ఉండెను. కానుకలను పెట్టెలో వేసేవారిని ఆయన గమనించుచుండెను. అనేకులు దేవునికి కానుకలు సమర్పించుచున్నారు. ఒక పేద విధవరాలైన ఒక స్త్రీ, తన దగ్గర ఉన్న రెండు కానులను ఆ కానుకల పెట్టెలో వేసెను. ఆమెకు ఉన్నదంతా కూడా కేవలము ఆ రెండు కానులు మాత్రమే, అవికూడా ఆమె దేవునికి ఇచ్చివేసినది.

ఆ స్త్రీ దేవుని బహుగా ప్రేమించినదానినిబట్టి యేసు సంతోషించినాడు. ధనికులైనవారు కూడా వచ్చి ఆ విధవరాలికంటే ఎక్కువైన కానుకలను ఇచ్చినారు. కాని ధనవంతుల ఇండ్లయొద్ద ఇంకా వారికొరకు ఎంతో ధనము నిల్వ ఉన్నది. ఇతరులు తమను గురించి గొప్పగా చూచుటకొరకు మరియు తమగురించి గొప్పగా చెప్పుటకొరకు మాత్రమే ఆ ధనవంతులు ఆ కానుకలు ఇస్తూఉన్నారు. దేవుని ప్రేమించకుండా ఆ ధనవంతులిచ్చిన ధనమంతటికన్నా, దేవుని బహుగా ప్రేమించి, ఆ పేద విధవరాలు ఇచ్చిన ఆ రెండు కానులు చాలా గొప్ప కానుకని యేసు అన్నాడు.

ప్రార్థన

ప్రియ పరలోకపు తండ్రి! నీవు మాకిచ్చిన అత్యున్నత బహుమతి నీ కుమారుడైన యేసు. ఈ గొప్ప బహుమతి ధనము ద్వారా లభించదు. అన్ని బహుమతులకన్నా గొప్ప బహుమతిని మాకు ఇచ్చినందుకు మమ్ములను కృతజ్ఞతా పూర్ణులుగా చేయుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

2 కొరింథీ 9:7

"దేవుడు ఉత్సాహముగా ఇచ్చువారిని ప్రేమించును."

# చిమ్మెట





చిమ్మెటలు అతి సూక్ష్మ పురుగులేకాని అవి జంతువులను ఎంతో బాధకు గురిచేసి వాటికి రోగములను కలుగజేయును. చిమ్మెటలు ఎంతో చిన్నవంటే వాటిని మనము కేవలము భూత అద్దములో మాత్రమే చూడగలము. జంతువులను ఎక్కువగా బాధించు అతి చిన్న వరుగు ఈ చిమ్మెట.

దేవాలయములో విధవరాలి కానుకకూడా ఎంతో చిన్నదిగా ఉన్నది. ఆమె పేదరాలు కనుక ఆమెకు ఆ కానుక విలువ ఎంతో ఎక్కువగా ఉన్నది. ఆమె ఎంత కానుక ఇచ్చిందో ప్రభువు చూడలేదు కాని దేవుని యెడల ఆమెకున్న గొప్ప ప్రేమను యేసు చూచినాడు. ఆమె వేసిన చిన్న కానుక యేసు దృష్టిలో చాలా ఎక్కువగా ఉన్నది.



మత్తయి 6:19-21

19"మీకోసం ఈ ప్రపంచంలో ధనాన్ని కూడ
బెట్టుకోకండి. ఇక్కడ ఆ ధనానికి చెదలు పట్టుతుంది.
తుప్పు ఆ ధనాన్ని తినివేస్తుంది. దొంగలు పడి దోచు
కొంటారు.
20మీ ధనాన్ని పరలోకంలో కూడ బెట్టు కొండి.
అక్కడ చెదలు పట్టవు, తుప్పు తినివేయదు. దొంగలు
పడి దోచుకోరు. 21మీ సంపద ఎక్కడ ఉంటే మీ
మనస్సు కూడా అక్కడే ఉంటుంది.



Translated by CLCI Bible College - Nidubrolu